# మచ్చుకో మనోనుభావులు

'హార్డ్లాన్'అనే అరుపుతో పాటు "టంగ్ టంగ్" మనే శబ్దం చెవులకు సోకగానే విసుగ్గా గేరు మార్చి బ్రేక్‌మీద కాలు వేశాడు డ్రైవర్. కండక్టరకు థ్యాంక్స్‌చెప్పి ఎయిర్ బాగ్‌తో బస్ దిగాడు ఆనంద్. ఆ వూరు తనకు కొత్త కావడంతో బస్సు తిరిగి బయలు దేరే వరకూ ఆగి చుట్టూ చూశాడు. రోడ్డుకు ఒక వైపు కాలువ, రెండో వైపు కొబ్బరి చెట్లూ, ఎంతో ఆహ్లాదకరంగా ఉంది అక్కడి వాతావరణం.

ఓ వారగా ఉన్న కిళ్ళీకొట్టు దగ్గరకు నడిచాడు. జేబులోనించి చిన్న కాగితం ముక్క తీసి ఓసారి చదువుకొని, "భూషణ రావుగారి ఇల్లెక్కడండీ?" అని అడిగాడు. బస్సు దిగిన వ్యక్తి కాసేపు అటూఇటూ చూస్తూ నిలబడటం, తర్వాత తన దగ్గరకు రావడం- అంతవరకూ ఆసక్తిగా గమనించిన కిళ్ళీ కొట్టు యజమాని, "అదిగో బాబూ ఆకనబడుతున్న కరెంటు స్తంభం పక్కనున్న రోడ్డులోకి చివరంటా వెళ్ళండి. ఆ వీధి చివర ఉన్న డాబా ఆయనదే" అన్నాడు.

థాంక్స్ చెప్పబోయి ఆడ్‌గా ఉంటుం దనుకున్నాడేమో "ఓసోడా కొట్టండి"





అని, వ్రాగిన తరువాత అతను చూపిం
చిన దిక్కుగా బయలు దేరాడు ఆనంద్.

నడుస్తున్నాడన్న మాటేగానీ అతని మనసు ఏదో తెలియని ఉద్వేగంతో నిండిపోయింది. అతను వూరికిరావడానికి గల కారణం అతని మనసులో పదే పదే మెదులుతూ ఉండటమే అతని ప్రస్తుత మానసికోల్లాసానికి కారణం. రెండునెలల క్రితం అతను వ్రాసిన ఒకానొక కథ ప్రచురింపబడిన సుమారు ఓ నెల రోజుల తర్వాత అతనికో ఉత్తరం అందింది. ఆ ఉత్తరం వ్రాసింది దివ్య అనే ఆవిడ.



అంతవరకూ సుమారు రెండొందల కథలు వ్రాసిన అనుభవం అతనికి ఉన్నా, ఒక పాఠకురాలినుండి రచనల విషయమై అతనికి వచ్చిన మొదటి ఉత్తరం అది.

కె.వి.వి.సత్యనారాయణరాజు

ఏ విషయంలోనైనా మొదటి అనుభవం సంచలనం కలిగిస్తుందనే విషయం అందరికీ వర్తించదేమో గానీ, ఆనంద్‌కు వర్తిస్తుంది- అతని మనసు సున్నితం కావడంవల్ల.

కథలు వ్రాసే తొలిరోజుల్లో అవి ఎప్పుడు అచ్చవుతాయా? అని నిరంతరమూ మథన పడేవాడు. కథలు అచ్చు కావడం ఒకసారి ప్రారంభమయ్యాక తన కథలను అచ్చులో చూసుకోవాలనే కోరిక క్రమేణా బలహీనపడి చివరికి కథలు ప్రచురింప బడటమనే విషయం ఓ యాంత్రికమైన చర్యగా అనిపించ సాగింది. అతనికి మొదట్లో తన రచనల మీద పాఠకుల అభిప్రాయాలు శ్రద్ధగా చదివేవాడు. పాఠకుల ఉత్తరాల్లో నిజాయితీ కనిపించేది అతడికి.

కానీ క్రమంగా ఆ ఉత్తరాలు కూడా ఓ ఫార్స్ అనే నిర్ధారణ కొచ్చాడు-తనకు బాగా నచ్చిన కథల మీద ఏ ప్రశంసా లేకపోవడమూ, తను చెత్తగా ఉన్నాయని నమ్మిన కథలకు అనుకోని ప్రశంసలు రావడమూ గమనించాం. పాఠకుల్లో- ఉత్తరాలు పడటం కోసం కథలోని గొప్పతనాన్ని పొగిడి వ్రాసేవాళ్ళూ, నిజంగా స్పందించి వ్రాసేవాళ్ళూ, తమ వ్యక్తిగత జీవితాన్నే వలానాకథ వేలెత్తి చూపించిందనే ఉక్రోషంతో వ్రాసేవాళ్ళూ ఇలా రకరకాల తెగలు ఉంటాయనే విషయం గ్రహింపుకొచ్చాక ఆ విషయాన్ని పట్టించుకోవడంకూడా పూర్తిగా మానేశాడు ఆనంద్, అతనికాపట్టింపు పోయిన చాలాకాలానికి అతను వ్రాసిన ఓ కథను విమర్శిస్తూ ఆతనికో ఉత్తరం వచ్చింది.

కేరాఫ్ ఎడిటరుకు వ్రాయబడిన ఆఉత్తరం అతనికి పంపించబడినది. అందులోని సారాంశం గుర్తు తెచ్చుకోబోయేముందు తను వ్రాసిన కథను గుర్తు తెచ్చుకున్నాడతను.

ఇరవైఏళ్ళ అందమైన అమ్మాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వేరే దారిలేక యాభైయేళ్ళ వృద్ధుణ్ణి పెళ్ళి చేసుకుంటుంది. తద్వారా అతనిలో పెళ్ళి గాకముందు తాను ప్రేమించిన యువకుడికి జీవిత భాగస్వామి కాలేకపోయినందుకు నిరంతరమూ చింతిస్తూ ఉంటుంది. అటువంటి సమయంలో అనుకోకుండా ఆమె ప్రేమించిన యువకుడు తారసపడటం, తరువాత ఆ అమ్మాయి తన ప్రేమికుణ్ణి ప్రేమించినా అతను తిరస్కరించటం వరకూ వ్రాసి, ఆమె అలా భర్తచాటున ప్రియుడి పొందును ఆశించటం ఆమె పరిస్థితి దృష్ట్యా తప్పుకాదనీ, కేవలం ఆర్థిక మాంద్యం వల్లనే ఆమె ముసలివాడిని చేసుకోవలసి వచ్చిందనీ, అవకాశం వచ్చినా తిరస్కరించిన ఆమె ప్రేమికుడిలాంటి వాళ్ళే సమాజానికి నిజంగా అవసరమనీ తెలియజేస్తూ ఆ కథనూ వరకట్నానికి లింక్ పెట్టి ఆ కథ చదివిన వాళ్ళకు అది వరకట్నాన్ని దుయ్యబట్టేకథగా అనిపించేలా కంక్లూడింగ్ రిమార్క్స్ వ్రాశాడు ఆనంద్.

ఆకథ చదివి ఉత్తేజితురాలై దివ్య అనే ఆమె ఉత్తరం వ్రాసింది ఆనంద్‌కు దాని సారాంశం- ఆనంద్‌కు ఎంత మాత్రమూ స్త్రీ నైజంమీద సరైన అవగాహనలేదనీ, దాని కుదాహరణ, అతను

వ్రాసిన ఆ కథేననీ, ఆనంద్‌లాంటి వాళ్ళు ఇటువంటి కథకుల్ని దుయ్యబట్టే అవ కాశం, సాహిత్యమంటే ఏవిటో తెలియని వాళ్ళకు కూడా కలిగిందనీ, ఇంకా ఆ విషయంలో నేరుగా చర్చించదలచు కుంటే తనను కలుసుకోమని వ్రాస్తూ, తన అడ్రస్ ఇచ్చింది ఆమె. ఆరు పేజీల ఉత్తరం చదవగానే, తక్షణం ఆమెను కలుసుకొని ఆమె మనసులో ఉన్న అభి ప్రాయాలను తెలుసుకోవాలను కోవడమే కాకుండా, ఆమె అలా ఎందుకు వ్రాయ వలసివచ్చిందో కూడా తెలుసుకోవాలను కున్నాడు ఆనంద్. తత్ఫలితంగా ఉత్తరం వ్రాశాడు ఆమెకు-ఆమెను కలుసు కోవడానికి తను సిద్ధంగా ఉన్నాననీ, ఆమె అభీష్టం ప్రకారం, ఆమె సూచించిన రోజు తను అక్కడికి రాగలననీ.

వెంటనే సమాధానం వచ్చింది ఆమె దగ్గర్నుంచి- మీరెప్పుడొచ్చినా నాకభ్యంతరం లేదనీ, మీరాకకోసం ఈ క్షణం నుంచీ ఎదురుచూస్తూ ఉంటాననీ. దాన్నిటి ఫలితమే సోంపల్లి అనబడే వూరికి అతని ప్రయాణం.

వూహల్లోనుంచి తేరుకొని కిళ్ళీకొట్టు వ్యక్తి ఇచ్చిన గైడ్‌లైన్స్ ఫాలో అవుతూ ఆవీధివెంబడి నడకసాగించిన అతన్ని కొత్తగా వేసినసున్నంతో కాంతులీనుతూ ఆకర్షించింది పెంకుటిళ్ళ మధ్యనున్న ఆడాబా. ఇంటిముందున్న గేటుగవేయ వేయబోతూ ఆలోచించాడు ఆనంద్. ఇది బొత్తిగా పల్లెటూరు. తనకు ఉత్తరం వ్రాసిన దివ్యను తనెప్పుడూ చూసిఉండ లేదు. ఈ ఇంట్లో ఆమెస్థానం ఏమిటో? ఈ విషయాలన్నీ ఆలోచించలేదు తను ఇంతవరకూ. ఆమె తనను కలుసుకో మని వ్రాయడమే తడవుగా బయలుదేరి వచ్చాడుగానీ, తను ఇలారావడం వలన ఓ స్త్రీగా ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందో తను తిరిగి వెళ్ళిపోయాక అను కున్నాడు. అంతలోనే... ఇవన్నీ తన కంటే బాగా ఆమె ఆలోచించుకొని మరీ వ్రాసుంటుందని తనని తానే సరిపెట్టు కున్నాడు. ఆమెకులేని భయం తన కెందుకు?

గడియ తప్పించి లోపలికి అడుగు పెట్టి అటూ ఇటూ చూశాడు. నిర్మాను



షమ్యంగా ఉందక్కడ. గేట్‌కు, ఇంటికీ మధ్యనున్న ఖాళీలో దారికిరువైపులా పూలమొక్కలు వికసించి ఉన్నాయి రంగురంగుల పువ్వుల్తో. ఇంటి ముందు తాటాకుల పందిరివేసి ఉంది. ఆ పందిరి క్రింద రెండు వాలుకుర్చీలూ, వారగా ఓబల్లా ఉన్నాయి. ప్రహరీకి వారగా చెరోమూలా వేపచెట్లున్నాయి. అతని పరిశీలనా పూర్తయ్యేలోగా 'ఎవరుకావాలండీ' అనేమాట వినిపించి ఆవైపు దృష్టిసారించిన అతని కాళ్ళకు ఓ మెరుపుతీగ కనబడింది.

మెరుపుతీగ వయసు ఇరవై అయిదుకు అటో, ఇటో ఉండవచ్చు. ఆమె వేసిన ధరించిన డిజైన్‌లేని పెద్దంచు ముదురు రంగుచీరా ఆమెకు తెచ్చిపెట్టుకొన్న పెద్దరికాన్ని ఆపాదించడంలో కొంత వరకూ సహకరించాయి.

"నా పేరు ఆనంద్..." అంటూ అర్థోక్తిగా ఆగిపోయిన అతన్నిచూసి ఆమె నుదుటిమీద ప్రశ్నార్థకంగా ఏర్పడిన ముడుతలు విడిపోయి ఆమె మొహం, ప్రసన్నంగా మారింది.

పెదాలు విడీవిడనట్టుగా దరహాస్యాన్ని చిలికించి, 'రండి' అన్నదామె. తన పేరు వినగానే మరేమీ వివరాలు అడక్కుండా ఇంట్లోకి ఆహ్వానించిన ఆమెను చూసి ఆమేదివ్య అయి ఉంటుందనుకున్నాడు ఆనంద్.

అతిథిమర్యాదలయ్యాక, అతని చేతికి చక్కపొడి భరిణె అందిస్తు అన్నదామె, "మీరొచ్చిన విషయంగురించి మాట్లాడుకొందామా?" తలూపాడు అనంద్.

అతనికెదురుగా ఉన్న సోఫాలో కూర్చుని ఆనంద్ వైపుచూస్తూ అన్నది, "మీరు వ్రాసిన భర్తదాటుభార్య" కథ ద్వారా మీరు చెప్పిందాంట్లో చెడే తప్పు మంచేం కనిపించలేదు నాకు"

పందేనికి ముందు కోడి పుంజుల్ని ఒకసారి దగ్గరకు తీసుకువచ్చి ఒకదానికొకదాన్ని తగిలించి మళ్ళీ దూరంగా తీసికెళ్లినట్టనిపించింది అతనికి. ఇంకా వివరంగా చెప్పండీ అర్థంటుగా చూశాడు ఆనంద్. తిరిగి కొనసాగించింది ఆమె, 'మీకథకు వరకట్నమనే ముసుగు మీరు తగిలించినా అది చాలా పలచగా, పారదర్శకంగా ఉండటం వలన మీకథలోని బూతు ఇట్టే కనిపించిపోతుంది. మీకథ ప్రకారం. పరిస్థితుల దృష్ట్యా ఒక స్త్రీ వయసుమళ్ళిన వాడిని చేసుకోవలసి వచ్చినా అందుకు వెనుకాడకుండా పెళ్ళి తంతు ముగించుకొని తరువాత నచ్చిన వాడితో యధేచ్ఛగా గడిపినా ఫరవాలేదు అంతే కదూ?"

అర్థంగా తలూపి అన్నాడు ఆనంద్. "అలా అనుకోవడం. మీ ఆలోచనా సరళియొక్కస్థితిని చెపుతోంది. విషయాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలంటే అవతలి వ్యక్తి కోపంనుంచి ఆలోచించాలి. నా ఉద్దేశ్యం. ఇష్టంలేని పెళ్లి చేసుకొన్న స్త్రీ నచ్చినవాడితో ఇదవటం వలన తప్పులేదని చెప్పటంకాదు. అక్క మీరు బ్రాడ్‌గా ఆలోచించాలి. నా కథ హీరోయిన్ ముసలివాడితో పెళ్ళికి ఒప్పుకోవడానికి కారణం. నేను తెలియజేసినట్టుగా ఆమె ఆర్థికదుస్థితి. ఆమె తండ్రి డబ్బుంటే కూతురికి అసంబంధం చేసేవాడా? అలాగే డబ్బులేక పోవడమ


▲

ాసహాయత ఎన్నో అసహజ విషయా
ాకు దారితీస్తోంది. ఈడూ జోడూలేని
పెళ్ళికూడా వాటిల్లో ఒకటి. అసలు వర
ట్నమనే ప్రసక్తే లేకపోతే, మిగిలిన
షయాల్లో ఎలా ఉన్నా కనీసం జీవితా
ికి ముఖ్యమైన వివాహం విషయంలో
ి అసంతృప్తి ఉండదుకదా? ఇహ వర
ట్నమనే ముసుగుకప్పి నేను బూతును
ప్రోత్సహించేలా వ్రాసానన్నారు. నేను
వాసిన కథనుమీరు పరిశీలించిన కోణం
వేరుకనుక మీకలా అనిపించి ఉండ
వచ్చు. నేను చెప్పింది అర్థంచేసుకొని
మరోలైన్‌లో ఆలోచించండి. అసలు
విషయం మీకు అవగతమవుతుంది."

ఆనంద్ చెప్పినమాటలువిని అన్నది
ఆమె, "కాకిపిల్లకాకికి ముద్దుకదా! మీ
భావాలు మీకు నచ్చటంలో ఆశ్చర్యం
లేదు. కాని నన్నుకూడా మీలా ఆలో
ించి, మీ హృదయాన్ని అర్థం చేసుకో
న్నారే, అదేకాస్త ఇబ్బంది కరమైన
షయం. ఎనీ హౌ, మీ వైపు నుంచి
ఆలోచించకపోవటం నా పొరపాటేకా
వచ్చు. సో... మీరు చెప్పే విషయాన్ని
ఒప్పుకుంటున్నాను. మీ కాశ్చర్యంగా
ఉంది కదూ ఇంతత్వరగా నేనుమీదారి
లోకి రావడం! దానికి కారణముంది.
మిమ్మల్ని నేనిలావచ్చి వ్యక్తిగతంగా
కలుసుకోమన్నడానికిగలకారణం వూహిం
చగలరా?"

వూహించలేనట్టుగా తలూపి అన్నాడు
ఆనంద్, "నిజానికి నాకథమీద మీవ్యా
ఖ్యానం ఇంకావివరంగా విందామనేకోరిక
కంటే ఆకథ చదివాకా ఒకపాఠకురాలిగా
నన్ను వ్యక్తిగతంగా కలుసుకోమనటం
వెనుక ఉన్న మీఉద్దేశ్య మేమిటో తెలు
సుకోవాలనె తపనేనన్నిలా రప్పించింది.

"అఫ్‌కోర్స్ మీకోరిక సహజమైనదే!
మీ అనుమానం తీర్చేముందు నాదో
ప్రశ్న ఆకథలో వ్రాసినట్టుగా మీరు
ప్రేమించిన అమ్మాయికి మరోవ్యక్తితో
వివాహమై, ఆతరువాత పరిస్థితులదృష్ట్యా
ఆ అమ్మాయి మిమ్మల్ని ఆహ్వానించింద
నుకోండి. మీరేంచేసి ఉండేవారు?"
ఆసక్తితోసోఫాలో ముందుకువంగి అన్న



దామె.

అటువంటి ప్రశ్నను ఎదుర్కోవడా నికి సిద్ధమయ్యే వచ్చాడేమో, వెంటనే అన్నాడు ఆనంద్. 'నా జీవితంలోనే అలాగే జరిగిఉంటే ఆ అమ్మాయినీ, భర్తనూ ఒప్పించి, విడాకుల తతంగం ముగిసాక నేనా అమ్మాయిని వివాహం చేసుకొంటాను- అని నేనంటే మీకు తృప్తిగా ఉంటుందేమో?"

"నవ్వి అన్నది ఆమె," తృప్తి కలగవలసింది నాకు కాదు మాఆయనకు నాకు ఇరవై అయిదు. నా వయసులోని అంకెల్ని అటూ ఇటూ మారిస్తే ఎంత సంఖ్య వస్తుందో అదిమా ఆయన వయసు. ఆయనకు పత్రిక అంటే ప్రాణం కావడం వలన మీరు వ్రాసిన కథ ఆయన చదవటం జరిగింది. ఆయన సగటు మగవాడు కనుక ఆకథను ఆయనకు అన్వయించుకోవటం మొదలు పెట్టాడు. అప్పట్నించి మాటల యుద్ధం ప్రారంభ మయింది మామధ్య. దానికి పరిష్కారం ఏమిటో నాకు తట్టలేదు. ఆలోచించగా ఈ పద్ధతి స్ఫురించింది మిమ్మల్ని ఏదో రకంగా ఇక్కడికి రప్పించి మీరలా ఎందుకు వ్రాయవలసి వచ్చిందో, సకారణంగా మీనోటితోనే ఆయనకు వివరిస్తే ఆయన తృప్తిపడి, మేం ఇద్దరం ఎప్పటిలాగే ఉండే అవకాశం కల గొచ్చు అందుకే ఇప్పుడు మీరో అబద్ధం చెప్పాలి. నిజానికి అలాజరిగే ఆస్కారం ఎంత మాత్రమూ లేదనీ. మీరలా ఒప్పుకోవడం వలన ఆయన మీకుగడ్డి పెట్టొచ్చు- ఇటువంటి తప్పుడు రాతలురాయొద్దని. మీరే మాత్రమూ ఆవేశపడి పోకుండా ఆ గడ్డి తిని, ఇటువంటి రాతలు ఇక ముందు వ్రాయనని ఆయన ముందు ఒప్పుకొని వెళ్ళిపోవాలి ఏ మంటారు?"

ఆయోమయంగా చూశాడు ఆనంద్. తను వ్రాసిన ప్రతి కథకూ ఇలా పాఠకుల్ని కలుసుకొని అవన్నీ తన స్వానుభవాలే తప్పవాటిలో వాస్తవంలే దని ఒప్పుకొని వాళ్ళచేత తిట్లుతినడం కంటే కథలు వ్రాయడం మానేస్తే బాగుంటుందేమో అనుకోవడమే కాకుండా ఇందులోతనకర్థంకాని మెలికేదో ఉందని కూడా అనిపించిందతనికి. అతని

హాంలోని భావాలు గమనిస్తు తిరిగి అన్నది దివ్య, "మీరలా చేయటంవలన నాకుకలిగే లాభమేమిటో చెప్పాను కానీ పాపం అంత దూరం నుంచివచ్చినం దుకు మీకు ఏదో లాభం ఉండాలి కదా! కథల్లో ఎన్ని ఆదర్శాలు వ్రాసినా ఆవిషయాని కొచ్చే సరికి మీరూ మామూలు మనుషులే కదా! సో.... ఒక వయసు మళ్ళినవాడి భార్య మీలాంటి యువకుడికి ఏం కానుక ఇవ్వగలదో అదే నేనూ ఇస్తాను సరేనా?"

మెలిక విడిపోయి నట్టనిపించింది అతనికి. ఆమెకళ్ళని కాంక్షగా చూస్తూ అన్నాడు," థాంక్ యూ మీ ప్రాంక్ నెస్ నాకునచ్చింది. మీమాట మీదనిల బడితే మీఆయన చేతతిట్లు తినడానికి నాకేమీ అభ్యంతరంలేదు."

అంతవరకూ దరహాసాన్ని చిలికిస్తూ వొయలు ఒలకబోసిన దివ్య మొహంలో మార్పు వచ్చింది. ఆమెఏదో అనబో

యేంతలో ఒక యువకుడు వాళ్ళున్న గదిలోకి వచ్చాడు. వచ్చీ రావడంతోనే ఆనంద్ చేతికి చేయిఅందిస్తూ," నాపే రెందుకులెండి, మీరింతవరకూ మాట్లా డిన దివ్య నాభార్య" అన్నాడు.

ఆయువకుడి అనుకోని ఆగమనానికి ఆశ్చర్యపోతూ అప్రయత్నంగా చేయి చాపిన ఆనంద్ అతని మాటలకు అదిరి పడ్డాడు. ఆయువకుడు చనువుగా ఆనంద్ భుజంమీద చేయి వేసి తడుతూ." టేకిట్. ఈజీమిష్టర్ ఆనంద్! మా ఇద్దరికీ కథలు చదవడం బాగా అలవాటు. కొన్ని కథల్లో చదివిన అవాస్తవిక సంఘటనలూ, పాత్రలస్వ భావాలూ జాగ్రత్తగా పరిశీలించాక మాకో అనుమానం వచ్చింది. కథల్లో ఆదర్శాలు గుప్పించి వ్రాసేవ్యక్తులు నిజజీవితంలో ఎలా ప్రవర్తిస్తారోనని. దివ్య వాదన ప్రకారం- రచనలు చేసే వాళ్ళు ఎంతో గొప్ప వాళ్ళు. ఒక విషయం ఆచరణ యోగ్యమైతే తప్ప వ్రాయడానికి సాహసించరు. రచనలు చేసేవాళ్ళలో నిజాయితీ ఉంటుందని

ఐమీన్... పాఠకుల స్థాయికం
ఎక్కువే ఉంటుందని ఆమె నమ్మక
నాది ఆమెకు విరుద్ధమైన భావన. రచన
చేయటంద్వారా తమ మనసులోని భా
లను పేపర్ మీద పెట్టి టెన్ష
తగ్గించుకోవడానికే వ్రాస్తారని నేనం
-దానికి వ్యతిరేకంగా వాదించి
దివ్య. మాఇద్దరి అనుమానమూ
దెట్లా? అందుకేమీ కథను విమర్శిస్తూమీ
ఉత్తరం వ్రాసింది. మిమ్మల్ని పిలి
అసలు కారణం మీకథ గురించి చర్చి
చడానికాదనీ, అవకాశం వ
వదులుకోనివాళ్ళు మామూలు మ
షుల్లోనే కాకుండా, నీతులు చెప్పేరచ
తల్లోనూ ఉంటారో లేదో తెలుసుకోవడ
కోసమేననే సరికి అర్థమయ్యే
టుంది. సారీ ఫర్‌ది డిసప్పాయిం
మెంట్. ఈ విషయమై మిమ్మల్ని
ఇబ్బంది పెట్టికుంటే మన్నిస్తారు కదూ
అన్నాడు. దించిన తలపైకి ఎత్త
పోయాడు ఆనంద్. పాపం ఏమనడా
వీలులేని పరిస్థితి అతనిది మరి!

